# ఆటవికజాతుల సంస్కృతి - జానపద గాధలు - గీతాలు

శ్రీ కవికొండల వెంకటరావు

ఈ ప్రసంగం వినేవారి కందరకూ "ఇంకా అడవులు వున్నాయా? అటవిక జాతులు అనేవారున్నారా యీ భారతయూనియన్‌లో?" అని సందేహం తోచవచ్చును. నిజానికి నేనూ ఆ సందేహాన్ని తొలుదొల్త పొందినవాణ్ణే; ఎంచేతంటే యిప్పుడెక్కడా అడవులే కనిపించవు. ఉడవులున్న చక్కడ పెద్దవుళ్ళు. సింహాలులాంటి గుండు మెకాలు గానరావు. ఒకవేళ అటువంటి మెకాలగపడ్డ చంపే బోయలు ఆచాయల కాపురం చేస్తూ తమయొక్క నిసర్గ పాటవాన్ని చూపించడంలేదు. ఎంత సేపూ ప్రభుత్వం బాటలేర్పరచి, బస్సులేర్పరచి, కొండపాడులన్నింటినీ కోనసీమగా మార్చడంలోను. అడవికజాతులనబడే వాళ్ళకు అక్షరజ్ఞానము కలిపించి వారికికూడా పౌరరక్షణ అలవరచాలని సంకల్పించి, అందుకుతగ ప్రణాళికలు వస్తుతూ వుండడంలోనూ చాలాకాలం వినియోగిస్తూ వుంది. మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడా. రాజ్యాంగంలో వీళ్ళనందరకూ "ట్రైబ్సు"గా పంత్రెండవ బాటితాలలో గుర్తించడం జరిగింది. ఆ పేళ్ళలో మనకు ముఖ్యంగా ఎరుకకువచ్చేవి "చెంచు, కోయ, కొండదొర, సవర, టోడ, గడబ, గాండ్, భిల్" ఇత్యాదులు.

వీరు నివసించేభూభాగాన్ని ఆంధ్రరాష్ట్రంలోమన్నెలని పిలుస్తారు. ఈ మన్నెం అన్నదాన్ని యింగ్లీషులో "ఏజెన్సీ" అంటారు. అందలి న్యాయశాస్త్ర పుటములు వేరుగా వుంటుంది. ఉద్యోగస్తుల అధికారం -పవర్- అమితంగా వుంటుంది. ఇదిల్లా వుండగా ఈ మన్నె ప్రదేశాన్ని కూడా నాగరీకంగా చేసేతలంపుతో, షెడ్యూలు ట్రైబ్స్‌వారి కొరకు శాసనసభలలో స్థానాలను ప్రత్యేకించి బాధ్యతవహించి. వారిలోనికికూడా దేశసేవా పరాయణులు కొందరు నూతనాభ్యాసాలను జొప్పించారు.

ఏవిధంగా క్రిందా మీదాపడ్డా చట్టం చట్టమే. అది దైనందినంగా మారవచ్చును గాని, ఆచారము, గాథ, దైవము ఈ మూడింటియొక్క స్వరూపాలు, శాశ్వతంగా ఒకానొక జాతియొక్క అస్తినిబట్టి అనుశ్రుతంగా వుండిపోతాయి. అవి ఒక పట్టాను మారేవికావు. అసలేమారని తత్వముత్పన్నమై యెల్లప్పుడూ ఆ తత్వమున్నప్పుడే ధర్మం సమిష్టిగా విరాజిల్లగలదు. మారితే ఆ సంఘమే నశించిందన్నమాట. ఇలా యెడతెగని ఒకానొక కట్టుబాటుకు, సంస్కృతికీ, కాణాచియై కలకాలంనుంచి వస్తూ వున్న మూర్తివంతమే ఆటవికజాతియొక్క నిజసాక్షాత్కారము. ఒకజాతి జీవప్రవాహంగా నాకు తోస్తుంది. మనం నాగరీకంగా చేసినకొద్దీ, అనాగరీకంగా వుండే అంతస్సులో రసపడుతూనే వుంటుంది. దానికొక అప్రయత్నపు కార్యగంగంగాను, అనుకోని జీవన విధానంగానూ మన పరిశీలనలో తట్టుతుంది. దాన్ని బాగుచేయాలని చూస్తూ దానినుండి మనమే తుదకు బాగుపడతాం. నామాట నమ్మండి.

"డంపి, డంపి, డంపి-డమ్!" అనిడోలువాయించినప్పుడు,—

"దనాటో! నాటో! ఆపో!

దానాఖావో! పాసి! పీవో!" అని దర్వాలు కొడుతూ ఆడినప్పుడు మన హృదయాలు మేలుకొన్నట్లవుతాయి. గమనించండి.

> "కొండవారు కోయవారు కోరియేరుకొనుడు, నా
> పండిరాలు బియ్యములను వండుకొని భుజించెడున్"

అని యొకప్పుడు "వేణువు" అనుకొన్నదట ....

ఈ కొండవారు యెవరు? కోయవారు యెవరు? అనే విషయాన్ని ఒకింత విమర్శిస్తే వారొకానొక వింత మనుష్యుల్లా మీకు కానవస్తారు. వేటకు, విడుపులకు, మరిగి అడవుల్లోనే కులాయాల్లో నిలయాలు నిర్మించుకుని, పొలాలను గూడెములనుండి అలవలతో కేటాయించుకుంటూ, మంచెలెక్కి కాపాడుకుంటూ, పశుసంపదను కాపురాలు చేస్తూ వుంటారు వీళ్ళు.

చాలాకాలమై నేను "రావిలంక" అనే ఒకానొక పల్లెటూరు చూచాను. అక్కడి వాళ్ళందరూ కొండదొరలే. ఊరంతా పోగుచేస్తే ఒకవీధి కొండపక్కనుంది. కొండనిండా పొడుగాటి తాడిచెట్లు, దండిగా పెరిగిన మొండి మోకలూను. ఆయూరునకు మా యూరునకు యెన్నో మైళ్ళు దూరంలేకపోయినా, యెంతో అంతరమున్నట్టుంది వాళ్ళభాష తెనుగేగాని అదో యేసతో మాట్లాడుతారు. ఒక్కొక్కప్పుడు "హూయీ" యూసాడుతారు. వాళ్ళ

స్త్రీపురుషాదులెవళ్ళు పలికినా, పక్షుల్లా మనకింపుగొలిపే గాని వ్రాతకందదు.

ఈ ఆటవికుల్లో ముఖ్యంగా తెనుంగుకు సంబంధించినవారు సవరలు, కోయలు, కోడులు, కొండవాళ్ళు, చెంచులు అనేటంటువంటివారు. వీరిలో చెంచుల ఆచారాలు తప్పతక్కినవాళ్ళవి యించుమించుగా ఒకరుగానేవుంటారు 'సవర' అన్నపదం 'శబర' నుండి వచ్చిందన్నారు. శ్రీరామచంద్రుని కాలంనాటి "శబరి" యీ సవరజాతి మనిషి అని ప్రతీతి. వీరిభాష యిప్పుడిప్పు డొకానొకలిపి రూపం దాలుస్తూవుందిట. మచ్చుకు వారిదోపాట కొంత వరకు ఉదహరిస్తాను. దయచేసి వినండి. నన్నుమాత్రం అర్థం అడక్కండి.

"కస్లబో లోంగ్ కుడ్జబన్.
లంకదేశాలోంగ్ ద కోలన్
చెల్నె బొత్తె గడ్డవె లబోలోంగ్"

కోయలు, కోడులు, కొండవాళ్ళు వీరరసం యెక్కువగా ప్రదర్శిస్తూ రజస్వలానంతర ప్రణయ కలాపాన్ని స్వయంవరమార్గంగాగాని, రాక్షసమార్గంగాగాని. వివాహాలుగా మార్చుకుంటూ మిక్కిలి యెక్కుగా మెలగెదరు. అందులోనూ కోయవాళ్ళ వర్చస్సు రాజసం, రస్తాలమాట వాళ్ళమొగవాళ్ళు వేసేవేషము, ఆడేభాష చూపర నరికడతాయి. చెవుల కిత్తడి యుంగరాలు పెట్టుకు, తూరిశారం నుండి బాణాలు తొంగిచూచేలా దోపు సవరందుకు, బొట్టు గోచిపెట్టు అదోనీటుగా చూపిస్తూ, సామర్థ్యమూ చదువూ కలిగి యుంటారు. "కొండరాజులు కొండరాణులు" అంటూ వీరు కొలిచే దేవత లెక్కడో కొండమీద సరస్సువొడ్డున, చీమలుదూరని- కాకులునేరని నట్టడివిను న్నారని, పేర్కొంటారు. ఆ దేవత లీ నరమానవులకు కనిపించరని, యెరిడైనా మానవమాత్రుడాచోటకి వెళ్ళాడా తిర్యురాడని యిలావిడ్డూరపుగాథ వెల్లడిస్తారు. ఆ కారణంగా నైవేద్యాలు ఆ దేవతలకు కొండదిగువనే కావించి వచ్చేస్తారంట.

పండగవచ్చినా, పరిణయమయినా, పంట పండినా, పాపకలిగినా, వీరు వారి వారి దేవతలకు, మటిన్ని పూసలమ్మ, గంగారమ్మ మున్నైన అమ్మవార్లకు ముందుగా పూజలు చేసేరు. నృత్యాల్లో కోయ నృత్యం చాలా అపురూపమైన నృత్యం. ఆ యయ్యలు ఇప్పకల్లు, ఐనేయ మాంసం తీసికుని బలే ఉత్సాహంగా డోళ్ళు వాయించుకుంటూ గొంగేదె కొమ్ముల్ని బూరాలుగా ఊదుకొంటూ, రంగు రంగుల పక్షి యీకలు, నెమలి పింఛాలు, తలల నాడించుకుంటూ, గుండ్రంగా గునిసిపోతూ 'గుముగుము' మంటూంటే అదో ఒయ్యారం ముత్యేల నలలు కొట్టినట్టుంటుంది. ఆ చిందు, చెంగు, తూగు, దుముకు, హేల, ఈల, ఎగురు, ఒరగు అన్నీ అన్నీ ఆంతరంగికపు హంగులని తెలుసుకోండి.

"అదెదెదెదెదే — సంగ దెదెదెదె" అని ఓ పాట. మరోపాట. "ఆడండీ - ఆడే - డెలారెడే - డెల్లో :

నీనూ నానూ పారి — నీనూ నానూ ఓసి
నీనూ నానూ తూరా - నీనూ నానూ పాడి
నీలకో ఒల్లా - నీ ఒకో ఒల్లా
నీయిప్పిమ్రాను - నీ మహామాను.
తేయపడి ఒల్లా - కుచ్చామడి ఒల్లా ...

ఒకానొక నృత్యముయొక్క సత్యము శోభ అంతా ఆ కళాశిలి లడుగుతే సేలయలోను. నడుముగానే హాయలోనూ వుంటాయి. ఒక సేనా నాయకుడు తీర్చిదిద్దనక్కర లేకుండా నివర్గంగా, నిటాగ్గా, బోర విరుచుకు నడుస్తారు కోయవారు, మళ్ళీ కావడిబద్దలా పల్లమాలిన పంపులు వైపులు వెలయిస్తారు.

కావిడిబద్దలంటే జ్ఞాపకం వచ్చింది ! ఈ మధ్యనే పట్నవాసం నడుమ కావడిబద్దలు చెక్కుకుంటూవున్న చెంచుయువకుణ్ణొకణ్ణి చూచాను. వాణ్ణి పలుకరిస్తే, తాముప్పుడే లతావుకు మూడు తరాలై వచ్చి వున్నామన్నాడు. మరి తన ముత్తాతల దేదేశమో, యే భాషోకూడా తెలియదన్నాడు. అయితే తన దేవుణ్ణి మరువలేదని, ఆదేవుడే తమ వంగడానికి కావడిబద్దలు వంచే వృత్తి కల్పించాడనీ పెద్ద కథగా, పద్మపురాణస్థ గరుడాచల నరసింహమూర్తి గురించి నివేదించాడు. పెద యహోబలమునుగురించి వక్కాణించాడు. ప్రక్కనే చెంచెత నడుస్తూవుంది. ఆ యువతి డాబుజంపుదికి చెంగు విసరుకొన్నా, దిగుభాగాన్ని గుండారుగా తమ సాంప్రదాయపు బొంతనే ధరించి, సంధ్యారాగానికి సమానమూ అన్నట్టు చిరునవ్వు నవ్వింది. వెంటనే నాలో........

"గుట్టులెక్కగలవా ? ఘన అప్పి కెక్కగలవా ?

దంటులమీది జాంతితేనియలు తెచ్చియియ్యగలవా ?
పెరిగిన గుత్తందనాముక్కలు పెర్చి సరిముతెయ్యగలవా ?
పులులు కొట్టగలవా ? నరహరి ఫలములు తేగలవా ?
అన్నట్టయింది. ఆ నరసింహస్వామి ఏమన్నాడప్పుడు ?

"చెట్టు లెక్కుదాన. పక్షుల చేరి కొట్టుదాన"

అని చేరబిలచి ఆ చెంచు లక్ష్మిని ...

"ఎవరి వదువవె నీవు కొమ్మా !
నాతో విహరింపవే ముద్దు గుమ్మా !"

అని ప్రోత్సహించేడు. ఆమె గొంగలి వెంటనే

"గుములు గుములు మా గుదెపు చెంచులు"

అని స్త్రి చేస్తుంది.

గిరిజాచల నాలకిమున్నదాన్ని చదివితే సర్వేసర్వత్రా త్రిలింగమందు ఆటవికజాతులయొక్క ప్రవృత్తి ప్రపత్తి, తేటపడగలవు. వీరి తొల్లింటివంశీకులు ఉత్సవంలో దేవుని ఊరేగింపులు "వోగింపు" చేసేవారట. జగన్నాధంలోను, జగన్నాథంలోను, సింహాచలంలోను, మటింకా దేవుడు మేలు చేస్తే చెప్పన్న నరసింహుల కోవెళ్ళలోను.... క్రమంగా రాను రాను ఆంగ్లేయుకారీల సంపర్కము వల్లను, ఆటవీశాఖోద్యోగస్థుల ఒత్తిడి వల్లను ఈ ఆటవిక జాతులన్న వారు కూడా తను అసలు **ఆయుధాలు** అయిన బాణం బల్లెం మానెనేసి, తుపాకీలు తూటాలు ఉపయోగిస్తూ వచ్చారు. ఆ కారణంగా అడవిజంతువులను కేవలము తమ ఆహారముకొఱకే కాకుండా అమ్మకానికి కూడా గురిపెట్టి కొట్టి, వాటియొక్క చర్మాలతో గోళ్ళతో, తలలతో, కొమ్ములతో, లాభం తీయడానికి అలవాటు పడ్డారు. ఇది దుర్లక్షణము అని ఒకానొక తెల్లదొర మొరపెట్టేడు. తొలుదొల్త తుపాకీ ఈ ఆటవికులు ప్రభుత్వపు సెలవు లేనిదే వాడరాదన్నాడు. మరిన్ని అడవులను, అడవి జంతువులను స్వేచ్ఛగా పెరుగనిచ్చినప్పుడే విచ్చలవిడిగా వేటాడ్డానికి. వాలాయం కనుగో డానికీ వీలుంటుందన్నాడు. ఆ సలహా సరియైనదనే నా యూహ. కాని తుపాకులు మొత్తలుగల దుద్దుకర్రల్లా అగపిస్తాయిగాని ప్రవాలపుచేతుల్లో ధగధగ మెరసిపొయ్యే 'డేయోసైఫ్' వాడి నుండవు. అంతకన్న వేయిరెట్లు మేలూ మృగయూథం జాతీయమైన కంపె, బల్లెం, విప్పు కత్తి, విల్లంబు.

అందుకే చెంచెత అడుగుతుంది నాగసింహుణ్ని ఒకచోట......

"బాణమేయగలవా ? మృగముంబట్టి త్రుంచగలవా ?"

అని.

ఇకను మనమొకటి నేర్చుకోవాలి. ముడిజాతిగానున్న మొదటి రకం ఆటవిక జాతులనుండి ఏనాడి. ఎఱుక. చెక్క. సొంగ బూరగు మానవుడ్ని వేయపగలయాగాలి. వీళ్ళు కావైతే కలుగుబట్టుకొని, జగుటుందపెట్టుకొని, గోపుర్నిపన్ని. దేగర్నివదలి. అరుబయటనే జీవించేరుగాని. వీరిలో విజాతీయతే తక్కువ. కోయలు. కొండదొరలు అన్నవాళ్లో తమ్ము నమ్మిన వాళ్ళకు ప్రాణాలిస్తారు. ఇంకోసంగతికూడా ధ్రువపరచుకోవాలి. సుగాలి, లంబాడీ, బొందిలి, రోహిలీ వీళ్ళను అందచందములు కలవాళ్ళుగా మనం గమనింపగలినా సంతలమ్మట తిరిగే వ్యాపారస్థులని అనుకోవాలి. వీరు హెచ్చు మైసూరు. మధ్యప్రదేశ్, బస్తర్, బండినకండ్, రోహిల్కండ్ ఆ ప్రాంతాలవారుగా తోస్తారు.

ఇన్ని మినహాయింపులతో ఆలోచించి ఆనవాలుబట్టి నేడు మనము ఆతిథ్యమియ్యాలి అంటే నిజమైన ఆటవిక జాతి మనుష్యుడు యెంత అపురూపుడవుతాడో చూచారా? 'స్నోమాన్' అనగా మంచు మనిషి అంత. 'వీనటియన్' అనగా శుక్రగ్రహనివాసి అంత అంటే యేమి? వాని 'పోగ' అడుగుజాడ చూడగలముగాని. అసలు మనిషి ఆకాశ పుష్పం' అన్నమాట.

(విజయవాడ రేడియో వారి సౌజన్యముతో)